“నువ్వు కావాలనుకుంటే (ఈ వ్యాధి పట్ల) సహనం వహించు, నువ్వు స్వర్గంలో ప్రవేశిస్తావు; లేదా, నువ్వు కోరుకుంటే, నిన్ను స్వస్థపరచమని నేను అల్లాహ్ను వేడుకుంటాను.”

అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: ఒకసారి ఆయన అతా ఇబ్న్ అబీ రబాహ్ తో ఇలా అన్నారు: "స్వర్గవాసులలోని ఒక స్త్రీని నేను నీకు చూపించనా?" దానికి అతా “తప్పనిసరిగా చూపిండి" అని అన్నారు: . అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రదియల్లాహు అన్హు అతనితో ఇలా అన్నారు: “ఆ నలుపు రంగు స్త్రీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇలా అన్నది: “నేను మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాను. దాని కారణంగా (స్పృహ తప్పి పడిపోయినపుడు) నా శరీరం (పై బట్టలు తొలగిపోయి) అనాచ్చాదితం అవుతున్నది. నా కొరకు అల్లాహ్’ ను ప్రార్థించండి”. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “నువ్వు కావాలనుకుంటే (ఈ వ్యాధి పట్ల) సహనం వహించు, నువ్వు స్వర్గంలో ప్రవేశిస్తావు; లేదా, నువ్వు కోరుకుంటే, నిన్ను స్వస్థపరచమని నేను అల్లాహ్ను వేడుకుంటాను.”. దానికి ఆమె ఇలా అన్నది: “అయితే నేను సహనం వహిస్తాను. అయితే మూర్ఛ స్థితిలో నేను అనాచ్ఛాదితం అవుతున్నాను. నేను అలా అనాచ్ఛాదితం కాకుండా
ఉండేలా చూడమని అల్లాహ్’కు దుఆ చేయండి.” ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమె కొరకు
ఆ విధంగా దుఆ చేసినారు.
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రదియల్లాహు అన్హు, అతా ఇబ్న్ అబీ రబాహ్ తో “స్వర్గప్రవేశానికి అర్హులైన స్త్రీలలో నుండి ఒక స్త్రీని నీకు చూపించనా?” అని అన్నారు. దానికి అతా “తప్పనిసరిగా చూపించండి” అన్నారు. అపుడు ఆయన “ఒకసారి ఈ నల్లటి స్త్రీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇలా అన్నది: “నాకు మూర్ఛవ్యాధి ఉన్నది, దాని కారణంగా నేను స్పృహ కోల్పోయి పడిపోతూ ఉంటాను. ఆ స్థితిలో నాకు తెలియ కుండానే నా బట్టలు తొలగిపోయి, నా శరీరం అనాచ్ఛాదితం అయి నా శరీర భాగాలు బయటకు కనిపిస్తూ ఉంటాయి. నా వ్యాధి నయం చేయమని అల్లాహ్ ను ప్రార్థించండి.” దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “నీవు కావాలనుకుంటే ఈ వ్యాధి పట్ల సహనం వహించు, నీకు స్వర్గం లభిస్తుంది. లేదా నువ్వు కోరుకుంటే నీ వ్యాధి నయం చేయమని అల్లాహ్’ను ప్రార్థిస్తాను.” అపుడు ఆ స్త్రీ ఇలా అన్నది: “అయితే నేను సహనం వహిస్తాను.” ఇంకా ఆమె ఇలా అన్నది: “అయితే నేను స్పృహ కోల్పోయి పడిపోతే నా బట్టలు తొలగి నేను అనచ్ఛాదితం కాకుండా ఉండేలా చేయమని అల్లాహ్’ను ప్రార్థించండి”. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమె కొరకు ఆ విధంగా దుఆ చేసినారు.

http://www.sunnah.global/hadeeth/te/show/3160